


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 09 ఆగస్టు 2025

పేజీలు - 08




## పులివెందులలో..

## టీడీపీ Vs వైసీపీ

# హోరాహోరీ!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

పోలింగ్ గడువు ముంచుకొస్తుండటంతో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల వేడి రోజురోజుకు హీటెక్కుతోంది. ఈ స్థానాన్నికైవసం చేసుకునేందుకు టీడీపీ - వైసీపీ హోరా హోరీ పోరాడుతున్నాయి. కవ్వింపులు.. దాడులతో పరిస్థితి తారాస్థాయికి చేరింది. రెండు రోజుల పాటు జరిగిన ఘర్షణల నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. దాదాపు 220 మందికిపైగా కేసులు నమోదు చేసింది. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక డ్రోన్ నిఘాను ఏర్పాటు చేసింది. ఉన్నతాధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఇరుపార్టీలు ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నాయి. వ్యూహాలు..ప్రతివ్యూహాలతో నేతలు దూసుకుపోతున్నారు. రెండు పార్టీల జిల్లా నేతలు పులివెందులలోనే మకాం వేశారు. మరోవైపు టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడు పులివెందుల స్థానాన్ని ఎట్టిపరిస్థితుల్లో గెలుచుకోవాలని పార్టీ శ్రేణులను టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. మరోవైపు వైసీపీ నేతలు ఆపార్టీ సీనియర్ నేత బొత్సా సత్యనారాయణ ఆధ్వర్యంలో పులివెందులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి చేయడాన్ని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ దృష్టికి తీసుకెళ్ళి టీడీపీపై ఫిర్యాదు చేశారు. రెండు పార్టీల నేతలు రాష్ట్ర స్థాయిలో రోడ్డెక్కారు. ఒకరిపై ఒకరు విమర్శలు..ఆరోపణలతో జడ్పీటీసీ ఎన్నికను రసవత్తరంగా మార్చారు. తాజాగా మండలంలో కీలకంగా ఉన్న పోలీంగ్ బూత్‌లను జంబ్లింగ్ పేరుతో మార్పులు చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

### పోలింగ్ బూత్‌లపై వివాదం?..

జడ్పీటీసీ స్థానం గెలిచి తీరాల్సిందే పార్టీ శ్రేణులను ఆదేశించిన టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు

రెట్టించిన ఉత్సాహంతో దూసుకుపోతున్న టీడీపీ శ్రేణులు.. నేతలు

వైసీపీ పక్షాన అన్ని తానై వ్యవహరిస్తున్న ఎంపీ వైయస్.అవినాష్, తోడుగా సతీష్‌రెడ్డి

క్షేత్రస్థాయిలో వైసీపీ విస్తృత ప్రచారం..

2లో

ఆంక్షలు అతిక్రమిస్తే

## ఉపేక్షించం



..వార్త 2వపేజీలో

## ప్రజాస్వామ్య బద్ధంగానే ..

# జెడ్పీటిసి ఎన్నికలు

పోలీసులు అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం మాకు లేదు..

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవిత



2లో

## ప్రశాంతంగా...

# పోలింగ్ నిర్వహణ

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

జిల్లా ఎస్పీతో కలిసి పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



2లో

## కుట్రపూరితంగానే....

# వివేక హత్య

జగన్, అవినాష్ ఆధ్వర్యంలోనే వివేకాహత్య

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వైయస్ సునీత కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వక భేటీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. శుక్ర వారం వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి సందర్భంగా పులివెందులలో వారి నివాసానికి వెళ్లి వైస్ వివేకానంద రెడ్డి చిత్రపటానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పూలమాలవేసి

..మిగతా 2వపేజీలో

హత్య రాజకీయాలు పులివెందులలో

## ఉండకూడదు

వైయస్ సునీత

8లో

వెల్లాలలో సామూహిక

## వరలక్ష్మి వ్రతం

వార్తలు లోపలి పేజీల్లో..

## వైసీపీ గెలుస్తుందన్న భయంతో టీడీపీ కుటిల యత్నం

జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి

2లో

## కుట్రపూరితంగానే వివేక హత్య



(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు. అనంతరం సునీతతో ఆదినారాయణ రెడ్డి పలు విషయాలను వారితో చర్చిస్తూ పులివెందులలో జరుగుతున్నటువంటి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న పరిణామాలు గురించి వివరిస్తూ, జగన్, అవినాష్ ఆధ్వర్యంలోనే వివేకా హత్య జరిగిందని, రాజకీయ విభేదాలు ఉన్న ఎవరు అలా చేయరు. జగన్, అవినాష్ రెడ్డి లవి దరిద్రపు ఆలోచనలు, 2019మార్చి 15 న దారుణంగా వివేకానంద రెడ్డిని హత్య చేశారు. కుట్రపూరితంగానే వివేకాను హత్య చేశారు. వివేక హత్య ఎంత కుట్ర పూరితమో, కోడి కత్తి, కనురెప్ప గాయం, ఇప్పుడు దాడులు అంతే డ్రామా.. రాజకీయాల్లోనే కాదు నిజ జీవితంలో ఇలాంటి క్యారెక్టర్ ఉండ కూడదు, వైసిపికి దాడులు అలవాటు, మా వాళ్ళను బెదిరించారు కాబట్టి ప్రతిఘటించాం, ప్రతిఘటిస్తే మళ్ళీ వైసీపీ దౌర్జన్యం చేసింది, ఇరు వర్గాలు ఘర్షణ పడ్డాయి వాస్తవమే,బ్రిటీషర్ల మీద తిరుగుబాటు జరిగినట్టే వైసిపి మీద తిరుగు బాటు జరుగుతోంది,ప్రశాంతంగా ఉన్న పులివెందులలో ప్రశాంతత లేదని వైసిపి రెచ్చగొడుతోంది, మొన్నటి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి ఇప్పుడూ జరుగుతాయి. గత ప్రభుత్వంలో ఏ ఒక్క ఎన్నిక అయినా సజావుగా జరిగిందా? వివేకా హత్య జరిగినప్పుడు ఎందుకూ మీడియాను అనుమతించలేదు, వివేకా హత్యలో సాక్ష్యాలూ తుడిచిన ఎంపీ అవినాష్ ఇప్పుడు నిజాలు చెబుతారన్నదీ భ్రమ, పులివెందులలో జరిగిన వివేకా హత్య, దానికి సంబందించిన కేసులు, కూటమి చేస్తున్న అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తాం, వివేకా కేసు త్వరగా తేల్చాలని గతంలో పెద్దలు అమిత్ షాకు నివేదిక ఇచ్చా, సంబంధం లేని కేసులో మమ్మల్ని ఇరికించినందుకు మా కుటుంబ సభ్యులు నేటికీ బాధపడుతున్నారు. అందుకే హత్యకు గురైన ప్రదేశానికి వచ్చా, నన్ను అంతం చేసేందుకు గత ప్రభుత్వంలో పెద్ద కుట్రలు చేశారు..వివేకా కుటుంబంతో బేటీ రాజకీయాల కోసం కాదు,మాపై చేసిన ఆరోపణలు నిజం కాదనీ సునీత ఇప్పుడు తెలుసుకున్నారు,వివేకా భార్య పిల్లల్ని ఆయన జయంతి రోజున కలవడానికి వచ్చాను,జెడ్పటిసి ఉప ఎన్నికల్లో సునీత ప్రచారానికి వస్తే మాకు అభ్యంతరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులు వివేకానంద రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్** ఈ నెల 12న పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో జరగనున్న జెడ్పిటిసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పులివెందుల, ఒంటిమిట్ట మండలాల పరిధిలో సమస్యాత్మకంగా గుర్తించిన పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, ఆర్వో ఓబులమ్మ లతో కలిసి పరిశీలించారు. ముందుగా పులివెందుల మండలంలోని కనంపల్లె(ఎంపిపి స్కూల్), మొట్నూతల (ఎంపిపి స్కూల్), ఇ-కొత్తపల్లె (ఆదర్శ పాఠశాల), నల్లపురెడ్డి పల్లె (జెడ్పి హైస్కూల్), నల్లగొండువారిపల్లె (ఎంపీపీ స్కూల్) పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఏఆర్వో వెంకటపతి, డిఎస్పీ మురళి, తహశీల్దార్లు, ఎంపిడివోలు సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం (జెడ్పి హైస్కూల్) పోలింగ్ కేంద్రాన్ని, ఒంటిమిట్ట గ్రామంలో (జెడ్పి హైస్కూల్), మంటపంపల్లె (ఎంపీపీ స్కూల్) పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏఆర్వో రంగస్వామి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న సాధారణ ఎన్నికల పోలింగ్ ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంతంగా సద్వినియోగం చేసుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.

# హోరా హోరీ!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక రసవత్తరంగా మారుతోంది. రాజకీయ వేడి పుట్టిస్తోంది. టీడీపీ నుంచి మారెడ్డి లతారెడ్డి, వైసీపీ నుంచి హేమంత్‌రెడ్డి బరిలో ఉన్నారు. నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి)కి అండగా టీడీపీ జిల్లా నేతలంతా పులివెందులలోనే మకాం వేశారు. ప్రధానంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి తన వ్యూహాలకు పదునుపెట్టి పావులు కదుపుతున్నారు. గ్రామ పంచాయితీల్లోని కీలక నేతలతో ఆయనే నేరుగా చర్చిస్తూ పరిస్థితిని టీడీపీకి అనుకూలంగా చక్కదిద్దుతున్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత పులివెందుల చేరుకున్నారు. పులివెందుల రాజకీయ పరిస్థితులను తెలుసుకుంటూ అధిష్టానానికి చేరవేస్తున్నారు. అదేవిధంగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డితో పాటు కడప, అనంతపురం జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు సైతం పులివెందులలోనే మకాం వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబునాయుడు పులివెందుల జడ్పీటీసీపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. నేతలంతా కలిసి ఒక సంకల్పంతో జడ్పీటీసీ స్థానాన్ని గెలుచుకుని రావాలని.. తాను పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన వెల్లడించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికపై టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఇతర 40 మంది నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణాజలాలు అందించి పంటలను కాపాడామన్నారు. ఇప్పుడు జడ్పీటీసీని గెలుచుకురండి.. పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి జగన్ చేయని విధంగా అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అందిస్తున్న పథకాలను జనంలోకి తీసుకెళ్లాలన్నారు. దీంతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గడప గడప తొక్కుతున్నారు. ఇక, వైసీపీ నేతలు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారాన్ని సాగిస్తున్నారు. కడప ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి అన్నీ తానై చూసుకుంటున్నారు. ఆయనకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డితో పాటు పులివెందుల నియోజక వర్గ నాయకులు అండగా నిలిచారు. దీంతో పులివెందుల మండల పరిధిలో వైసీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా జడ్పీటీసీ ఎన్నికల బరిలోకి దిగింది. అభ్యర్థిగా శివకళ్యాణ్ రెడ్డి పోటీ చేస్తుండటంతో ఆ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి ధృవకుమార్‌రెడ్డి ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈనెల 12 ఎన్నికల తేది దగ్గరపడుతుండటంతో ఎవరి స్థాయిలో వారు ప్రచార జోరు పెంచారు.

### పోలింగ్ బూత్‌లపై వివాదం?..

పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను ఉన్నపళంగా అధికారులు మార్చేశారని వైసీపీ ఆరోపిస్తోంది. ఇందులో అధికంగా ఓట్లు ఉన్న నల్లపురెడ్డిపల్లి, ఎర్రబల్లి, నల్లగొండువారిపల్లి పోలింగ్ బూత్‌లనే జబ్లింగ్ చేశారని వారు గుర్తు చేస్తున్నారు. ఎర్రిబల్లి ఓటర్లకు నల్లపురెడ్డిపల్లెలో పోలింగ్ బూత్, నల్లపురెడ్డిపల్లి ఓటర్లకు ఎర్రిబల్లిలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. దాదాపు 7 వేల ఓట్లు ఈ నిర్ణయంతో ప్రభావితం కానున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే.. రాజకీయ పార్టీలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా నామినేషన్ల సందర్భంగా ఇచ్చిన పోలింగ్ బూత్ లిస్టును మళ్లీ ఎలా మారుస్తారని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కాగా, అధికారులు మాత్రం దీనిపై ఎటువంటి ప్రకటన చేయలేదు.

# ఆంక్షలు అతిక్రమిస్తే ఉపేక్షించం

**డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ - ఎన్నికల బందోబస్తుకు 600 మంది పోలీసులు**

**జడ్పీ ఉప ఎన్నికపై ఎస్.పి అశోక్ కుమార్ హెచ్చరికలు**



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నిర్వహిస్తున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీ ఉప ఎన్నికల సంబంధించి ఆంక్షలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఒంటిమిట్ట పులివెందుల జడ్పీ స్థానాలకు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు , ఉప ఎన్నికల్లో భాగంగా పోలీసులకు అన్ని పార్టీల వారు సహకరించి ఓటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకోవాలని సూచించారు, ఎన్నికల్లో ఎలాంటి అసాం ఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్న ట్లు తెలిపారు, అలాగే శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా 600 మం ది పోలీసులను బందోబస్తుకు నియమించమన్నారు, ఆయా ప్రాంతాల్లో ముంద స్తుగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామ న్నారు, రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులకు వారి వారి ప్రాంతాల్లో నిర్దేశించిన ప్రాంతాల్లోనే ప్రచారం నిర్వహించాలని తెలిపారు, పోలీసులకు ఇచ్చిన సమాచా రంలో భాగంగా ఏ రోజుకు ఆ రోజు ప్రచారాన్ని ఆయా గ్రామాల్లో నిర్వహించు కోవాలా తప్ప పోలీసుల అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించరాదు అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విధించిన ఆంక్షలు అతిక్రమిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు, పులివెందుల ఒంటిమిట్ట ప్రాంతాల్లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికలను పోలీసు శాఖ తమ వంతుగా ప్రత్యేక పర్యవేక్షణతో ఎన్నికల నిర్వహణకు సిద్ధమైందన్నారు, ఇందుకోసం ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో పోలీసు అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చామన్నారు, ఎన్ని కలకు సంబంధించి ప్రచారంలో గాని ఓటింగ్ ప్రక్రియలు గాని ఎలాంటి అల్లర్ల కు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తమదైన శైలిలో వ్యవహరిస్తుందన్నారు పోలీస్ శాఖకు సహకరించి ప్రతి ఒక్కరు శాంతి భద్రతలు కాపాడడంలో తమ వంతు సహకారం అందించాలని రాజకీయ నాయకులని కోరామన్నారు, ఆయా ప్రాంతాల్లోని విద్వేషాలను, స్థానిక స్థితిగతులను ఆసరా చేసుకొని ఎవరైనా అల్లర్లను ప్రేరేపిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు, పులివెం దులలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు దృష్ట్యా భారీగా సాయుధ బలగాలను ఏర్పాటు చేశామన్నారు, స్థానిక ఎన్నికలు జరుగుతున్న రెండు స్థానాలలో పూర్తిగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేస్తు న్నామన్నారు, ఇప్పటికే రెండు ప్రాంతాలలో 120 మంది పై ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి సొంత పూచి కతలు తీసుకున్నామన్నారు, వీ రందరి పైన ఎన్నికలు పూర్తయి నంతవరకు పోలీసు నిఘా ఉం టుందన్నారు, రాజకీయ నాయ కులు ప్రచారం నెపంతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడంతో వారిపై నిత్యం నిఘా పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు, రాజకీయ నాయకులు వారికి కేటాయించిన ప్రాంతాలలోనే ఎన్నికల ప్రచారం చేయాలని అలా కాకుండా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఆయా మండలాలలో సమస్య ఆత్మక గ్రామాలలో ఎన్నికల రోజు అల్లర్లు జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టడమే కాకుండా సి సి కెమెరా లతో సాయుధ బలగాల ను వినియోగించుకుంటున్నట్ల తెలిపారు,

**పులివెందుల ఒంటిమిట్ట ఓటర్లకు విజ్ఞప్తి**

ఈనెల 12న జరగబోవు జెడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా ఆయా గ్రామాల్లో సంబంధం లేని వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా నిర్వహిం చుకునేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు, కాబట్టి ఓటర్లు ఆయా ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు పాల్గొని గొడవలకు పాల్పడుతున్నట్టు అనుమానం కలిగితే పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు, ప్రజలు నాయకులు సహకరిస్తే ప్రతిష్టాత్మకంగా జరుగు తున్న పులివెందుల ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికలను సజావుగా నిర్వహించేం దుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు,

# ప్రజాస్వామ్య బద్దంగానే జెడ్పీటిసి ఎన్నికలు

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల జెడ్పీటిసి ఎన్నికలు ప్రజాస్వామ్య బద్దంగా నిర్వహించడం జరుగుతుందని, వైసిపి ఏ విదంగా దౌర్జన్యం చేస్తున్నారో చూస్తున్నాంమని, పోలీసులు అడ్డం పెట్టుకొని రాజ కీయం చేయాల్సిన అవసరం మాకు లేదు లేదని టిడిపి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులి వెందుల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతం ప్రభుత్వం లో ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసు, బీఫారం చించి నామినేషన్ వేయకుండా చేశారు.ఇప్పుడు ఎవరైనా స్వేచ్ఛగా నామినేషన్ వేసే పరిస్థితి కల్పించాం.అందుకే 11 మంది నా మినేషన్లు వేశారు. పులివెందులలో ఓడిపోతున్నామనే భయంతో రెచ్చగొడుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి సతీష్ రెడ్డి అవినాష్‌రెడ్డి ఏం మాట్లాడారో చూశాం, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ప్రజలు సహకరిస్తారు, జగన్ పార్టీ నేతలు పోలీసులను అధికారులను బెదిరిస్తున్నారు, రప్పా రప్పా నరికితే తప్పేం ఉంది జగన్ అంటున్నారు. వివేకా జయంతికి సునీతను రావద్దు అని తల్లి చెప్పే పరిస్థితి ఏర్పడింది,మేనిఫెస్టో చెప్పిన మాటలను మేము నిలబెట్టు కున్నాం. పులివెందుల అభివృద్ధి ఆపలేదు,సేవ్ డెమోక్రసీ ఉయ్ వాంట్ జస్టిస్ అని వైసిపి ర్యాలీ చేసింది, వాళ్ళకు సేవ్ డెమోక్రసీ అర్థం కూడా తెలియదు, పులివెందుల లో టిడిపి అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రైతు ఆత్మహత్యకు కారకులైన వారిని స్వతంగా శిక్షించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. శ్రీరాములు శుక్రవారం మైదుకూరులో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శ్రీరాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటీ ఎల్లంపల్లి గ్రామానికి చెందిన యువరైతు మూలే ఇంద్రసేనారెడ్డి (41) ఆగస్టు 7 - 2025 గురువారం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని చనిపోవడం చాలా బాధాకరమని, కౌలు వ్యవసాయం చేస్తున్న ఇంద్రసేనారెడ్డి కి ఒక పాప, ఒక బాబు ఉన్నారని కావున వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, అలాగ్టే బ్రహ్మంగారిమఠం మండలం లింగాలదిన్నె పల్లెకు చెందిన భూమి రెడ్డి సుబ్బిరెడ్డి అనే రైతు మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆగస్టు 8 - 2025 న ఉదయం 5 గంటలకు ప్రొద్దుటూరు ఆసుపత్రిలో చనిపోవడం మరొక బాధాకరమైన విషయమని, 7 వతేదీన వామపక్ష, రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు చెప్పిన విధంగా సుబ్బిరెడ్డి ఆత్మహత్యాయత్నానికి అదే గ్రామానికి చెందిన లెక్కల రమణారెడ్డి అతనితో పాటు మరికొంత మంది కారణమని, 3 రోజుల కిందట ఒక కేసు విషయమై సుబ్బిరెడ్డిని బ్రహ్మంగారిమఠం పోలీసులు స్టేషన్ కు పిలిపించి చాలా పరుషంగా మాట్లాడినట్టు ఇంటికి వచ్చి మాకు విషయం తెలియజేసి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు సుబ్బిరెడ్డికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా 9 నెలల కిందట కుమారుడు నాగిరెడ్డి పురుగుల మందే తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు, వివాహమైన ఇద్దరు కుమార్తెలు వితంతువులని ఒకరికి ఇద్దరు సంతానం, ఇంకొకరికి ఒకరు సంతానం ఉన్నారని వారి భర్తలు చనిపోయి చాలా బాధలో ఉన్నామని, 9 నెలల కిందట మా తమ్ముడు నాగిరెడ్డి చనిపోవడం మమ్ములను చాలా బాధించిందని, ఇప్పుడు మా తండ్రి కూడా చావు బతుకుల మధ్య ఉన్నాడని వారు తెలియజేయగా చాలా బాధ వేసిందని, సుబ్బిరెడ్డి చనిపోవడంతో ఆ కుటుంబం ఒక అనాధ కుటుంబంగా మారిందని కావున సుబ్బిరెడ్డి మరణానికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని, పరుషంగా మాట్లాడిన పోలీసుల పైన జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని కోరారు, 9 నెలల కిందట చనిపోయిన నాగిరెడ్డి శవానికి పోస్టుమార్టం చేసి వారి కుటుంబ సభ్యుల అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో రోజు రోజుకు రైతుల ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని , పదుల సంఖ్యలో ప్రతిరోజు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతులకు సంబంధించిన అప్పులన్నింటినీ బేషరతుగా మాఫీ చేయాలని, ప్రైవేట్ అప్పుల పైన మారిటోరియం విధించాలని, చనిపోయిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు కె. రామాంజనేయులు, సిపిఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం ( ఏఐటియుసి) నాయకులు బి. పీరయ్య, సిపిఐ నాయకులు పి . శంకర్ పాల్గొనడం జరిగింది.

## నేడు బి.మఠంకు ఎమ్మెల్యే పుట్టా రాక



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ నుంచి ఎడమ కాలువ ద్వారా రైతులకు సుమారు 300 క్యూసెక్కులు నీటిని విడుదల చేయడానికి నేడు శనివారం మధ్యాహ్నం బ్రహ్మంగారి మఠానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రానున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## నేర స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్

### పోలీసుల అదుపులో నిందితుడు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గంగాయ పల్లె గ్రామంలో నిన్న జరిగిన బాలిక అత్యాచార కేసు విషయమై మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ రీసనల్ ఫోరెన్సిక్ సైంటిఫిక్ లేబరేటరీ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి నేర స్థలాన్ని పరిశీలించి సాక్షాదారాలను విచారించి నిందితుడికి కఠినమైన శిక్ష పడేటట్లు ఆధారాలు సేకరించారు పోలీసుల అదుపులో నిందితుడును విచారిస్తున్నారు ఈ కార్యక్రమంలో కడప క్లూస్ టీం నారాయణరెడ్డి బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కలసపాడు ఎస్సై తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడిందంటే పశువుల ఆసుపత్రి సముద్రంగా ఉంటున్నా పట్టించుకోరా?

### సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ ఆరోపణ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడు లో పశువుల ఆసుపత్రి నందు చినుకు పడితే సముద్రమును తలపించినట్టు ఉంటుంది. ప్రతి నిత్యము ప్రజలకు అందుబాటు లో ఉన్నటువంటి పశువుల ఆసు పత్రిలో పసువుల డాక్టర్ వారి సి బ్బంది వర్షం పడితే మోకాళ్ళ లో తు నీళ్లలో దిగి. పశువులకు వై ద్యం అందించవలసి వస్తుంది అధికారులు ఎవరే గాని ఈ విష యాన్ని పట్టించుకోవడం లేదని సిపిఐ కలసపాడు మండల కార్య దర్శి. గుడిమే సునీల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం అధికారులు సిబ్బంది వస్తున్నప్పటికీ అక్కడి పరిస్థితులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారు కూడా లేకపోవడంతో సామాన్య రైతులు పశువుల కాపరులు మేకలు గొర్రెల కాపరులు అనేక ఇబ్బందులకు పోతున్నప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటి కైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ వెంటనే సందర్శించి మండలంలోని రైతుల బాధలు కష్టాలను తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శ గుడిమే సునీల్ కోరారు. మాజీ సీనియర్ జర్నలిస్టు సుబ్బారావు మాట్లాడుతూ పసుపుల ఆసుపత్రికి పసుపుల వైద్యం కోసం రైతులు ప్రజలు వెళ్లాలంటే మోకాళ్ళ లోతు నీళ్లలో నడుచుకుంటూ వెళ్లాలి ప్రతిరోజు మెయిన్ రోడ్డు ప్రక్కనుంచి మండల అధికారులు వెళ్లాల్సి ఉంది కానీ కనిపించడం లేదని ఆయన అన్నారు ఇక్కడ ఉండే పరిస్థితి మండల అధికారులు గానీ రాజకీయ నాయకులు గాని కనిపించడం లేదు ఇక్కడ ఉండే నీళ్లలో దోమలు క్రిటికాలు చేరి మలేరియా టైఫాయిడ్ వచ్చే అవకాశాలు ఉన్నాయి దీనిపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారన్నారు.

## ఆంజనేయస్వామి ప్రతిష్ట కార్యక్రమంలో సాయినాథ్ శర్మ





**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండలం, కొత్త సంగటి పల్లి పంచాయతీ, రేపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవంలో తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ పాల్గొన్నారు... కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు వేల్పుల సాంబ, గంగయ్య తదితరులు పూలమాలలతో బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ రేపల్లె గ్రామస్తులు కలిసికట్టుగా సమైక్యతతో ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని,, ఆలయ నిర్మాణానికి తోడ్పడి, నిస్వార్ధంగా తమ సేవలను అందించిన కమిటీ సభ్యులందరూ అభినందనీయులని, అలాగే ధ్వజస్తంభాన్ని తమ సొంత నిధులతో ప్రతిష్టించిన ఈశ్వరయ్య కుటుంబాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే నా వంతుగా ఆలయ అభివృద్ధికి అవసరమైన మేర సహాయం చేస్తానని తెలపటం విశేషం.. ఆయనను గ్రామస్తులు పూలమాలతో శాలువా తో ఆయనను ఘనంగా సన్మానించారు.

### ప్రతిష్ఠ మహోత్సవములో వైసిపి నాయకులు

తదనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో వైసిపి నాయకుడు రాష్ట్ర ఆర్టీసీ మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నరేన్ రామంజుల రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, సర్పంచ్ కేశవరెడ్డి వైసీపీ యువ నాయకులు మాధవరెడ్డి, పద్మాకర్ రెడ్డి, చంద్రారెడ్డి బాలకృష్ణారెడ్డి ఓబులరెడ్డి రాజేష్ రెడ్డి మండల వైసీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహించి భక్తాదులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు..

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్**

పోరుమామిళ్ల లోని పద్మావతి కల్యాణ మండపంలో జరిగిన మురుకుటి విజయకుమార్ రెడ్డి, విజయలక్ష్మి ల కుమారుడు డాక్టర్ సాయి కుమార్ రెడ్డి వివాహ వేడుకల్లో బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని శ్రీ భద్రకాళి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం అత్యంత వైభవంగా అత్యంత వైభవంగా జరిగింది. వరలక్ష్మిదేవి అమ్మవారిని పూలమాలతో ఘనంగా అలంకరించి వేద పండితులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఘనంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూలు,పండ్లు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 300 మంది మహిళలు పాల్గొని వ్రతం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పెరుగు వీరానారాయణ యాదవ్, ఈవో కే.శ్రీనివాసులు ఆలయ ప్రధాన అర్చకులు తెలియచేయారు..

## శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఎర్రగుంట్ల పట్టణంలోని శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం మహోత్సవం అత్యంత వైభవముగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వరాలు కురిపించు వరలక్ష్మీమాత అంటూ ఆలయాలలో, తమ ఇళ్లలో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి కలశాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి ప్రతిమను ఉంచి వాయినాలను సమర్పించి ముత్తైదవులకు పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్, పూలు అందజేశారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకారాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం మహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో, శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, చిలంకూరులోని శ్రీ రాజరాజేశ్వరి దేవి, ఆలయంలో, ఆర్టీపిపిలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సమేత ఆలయంలో లక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

## ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను వినియోగించుకోండి

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మైదుకూరు విద్యుత్ డివిజనల్ వారి ఆధ్వర్యంలో 13వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ ను వినియోగించుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్ కోరారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలసినదిగా కోరారు. బద్వేలు సబ్ డివిజన్ పరిధిలోని బద్వేలి, గోపవరం, అట్లూరు, బీ మఠం. మరియు మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని మైదుకూరు, చాపాడు, దువ్వూరు, వనిపెంట, కాజీపేట, పోరుమామిళ్ల సబ్ డివిజన్ పరిధిలోని పోరుమామిళ్ల,, కలసపాడు, కాశీనాయన, బి కోడూరు, మండలాలకు సంబంధించి ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు తమ యొక్క పరిష్కారము కాని సమస్యలను రాతపూర్వకముగా ఫిర్యాదు ద్వారా తెలియపరచవలసిందిగా కోరారు.

## టిడిపి నుండి వైకాపాలోకి 100 కుటుంబాలు చేరిక

### పార్టీలో చేరిన వారికి కండువాలు వేసిన ఎంపీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** 12వ తేదీ జరగబోయే జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింట ప్రచార కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన 100 కుటుంబాలు శుక్రవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాళ్ళ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం పార్టీని వీడి వైకాపాలో చేరడం జరిగిందన్నారు. హేమంత్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామ సుబ్బారెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, బలరామిరెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బెదిరింపుల కేసులో.. వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డిలకు 41ఏ నోటీసులు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** పులివెందులకు చెందిన టీడీపీ నాయకుడు విశ్వనాథరెడ్డిని ఫోన్‌లో బెదిరించారని ఆరోపణతో వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారు. వీరిద్దరూ హైదరాబాద్?లో ఉన్నారు. పులివెందుల పోలీసులు హైదరాబాద్‌కి వెళ్లి వారి ఇద్దరికీ 41ఏ నోటీసులు జారీ చేసి వారి వివరణ కూడా తీసుకున్నారు.పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఇటీవల వైఎస్సార్సీపీ నుంచి విశ్వనాథ్ రెడ్డి టీడీపీలోకి చేరారు. అతను టీడీపీలో చేరే సమయంలో భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డిలు కలిసి ఫోన్‌లో బెదిరించినట్లు బాధితుడు ఆధారలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు శుక్రవారం భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి 41ఏ నోటీసులు జారీ చేశారు. మరో ఇద్దరు రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డికి కూడా త్వరలోనే నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు.

## పోలింగ్ బూత్‌ల మార్పుపై కలెక్టర్‌కు వైసీపీ వినతిపత్రం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల అవకతవకలు జరుగుతోందని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ ను కలసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికిప్పుడు పోలింగ్ కేంద్రాలను మారిస్తే ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని, ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్లాలని వైసీపీ నాయకులు కలెక్టర్ ను కోరారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలు చేస్తుందంటూ ఆరోపించారు. స్వేచయుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరపాలంటూ వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** చెన్నారెడ్డి పల్లె నుండి పోరుమామిళ్ల వెళ్లే రహదారిలో పిడుగుపల్లె గ్రామం మధ్య విద్యుత్ స్తంభం ఢీకొట్టిన కారు. వివరాల్లోకి వెళితే చెన్నారెడ్డి పల్లె గ్రామంలో శుభకార్యానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఎదురుగా వస్తున్నా బైక్ ను తప్పించబోయి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది కార్ ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. ప్రమాద సమయంలో కరెంటు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట లో ఈ నెల 12 న జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలోని కొండమాచుపల్లి సమస్యాత్మక గ్రామాల్లో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర్లు ఉత్తర్వుల మేరకు సాయుధ బలగాలతో పోలీసు అధికారులు కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత ఎన్నిక లక్ష్యంగా రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పిస్తూ కొండమాచుపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ నర్వకాట్ పల్లి, బోగేపల్లి గ్రామంలో లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఒంటిమిట్ట సి.ఐ. టి.బాబు, మరియు కడప తాలూకా ఎస్.ఐ తులసి నాగ ప్రసాద్ మరియు స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొని ఎవరైనా ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 'దొంగ ఓట్ల' మోడీ ప్రభుత్వం, ఎన్నికల సంఘం దేశద్రోహం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై దొంగ ఓట్ల చౌర్యంతో 2024 ఎన్నికల ఫలితాలను తారుమారు చేసి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశద్రోహానికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సాక్ష్యాధారాలతో సహా 2024 ఎన్నికల్లో సుమారు 25 లోక్సభ స్థానాల్లో కేంద్ర ఎన్నికల సంఘం, భారతీయ జనతా పార్టీ కుమ్మక్కై దొంగ ఓట్ల ద్వారా ఆ పార్టీకి ఎక్కువ స్థానాలు లభించేటట్లు చేశారని విమర్శించారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ మహదేవపుర లోక్సభ స్థానంలో దొంగ ఓట్ల ద్వారా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కేంద్ర ఎన్నికల సంఘం సాయంతో గెలిచిన తీరును ప్రదర్శించారని తెలిపారు. అంతేకాకుండా 2014, 2019, 2024 సంవత్సరంలో జరిగిన లోక్సభ ఎన్నికల్లో వరుసగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ఎన్నికల సంఘంతో కుమ్మక్కై వరుసగా ఎన్నికల ఫలితాలను తనకు అనుకూలంగా మార్చుకుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన భారతీయ జనతా పార్టీ ఎన్నికల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా పరాభవించిన ప్రధాని నరేంద్ర మోడీని కఠినంగా శిక్షించాలని కోరారు. దీనిపై ఉన్నత స్థాయి సమగ్ర విచారణ జరిగితే గాని ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, కేంద్ర ఎన్నికల సంఘం సంయుక్తంగా దొంగ ఓట్ల ఎన్నికల కుంభకోణం వెలుగులోకి వస్తుందన్నారు.అందువల్ల వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని భారత రాష్ట్రపతి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందుకు బాధ్యులైన గతంలో ఎన్నికల సంఘం కమిషనర్లుగా పనిచేసిన రాజీవ్ కుమార్ ఇతర కమిషనర్లు ఉప కమిషనర్లు బాధ్యులను కూడా కఠినంగా శిక్షించాలని పునరుద్ఘాటించారు. కేవలం దొంగ ఓట్ల ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా దళితులు, ముస్లింలపై దాడులు, హత్యలు చేయిస్తూ నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయానా రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ సునీతమ్మను కలిసిన పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి శుక్రవారం పులివెందులలో వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైయస్ సునీతమ్మను మరియు ఆమె నర్రెరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పాల్గొనడానికి పోవడానికి ముందు వారి ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మొయిళ్ళ శివ కళ్యాణ్ రెడ్డికి మద్దతు తెలపాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అసెంబ్లీ ఇన్చార్జి సింగం శివ మోహన్ రెడ్డి మరియు కడప పట్టణ అధ్యక్షుడు గౌస్ పీర్ మరియు లింగాల మండల అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేష్ బాబు మరియు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడక దారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కేసులు తప్పవు

### వన్ టౌన్ సిఐ రామకృష్ణ హెచ్చరిక



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ప్రధాన రహదారుల వెంబడి ప్రజలు నడక సాగిస్తే ప్రమాదాలు సంభవించడంతోపాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయనే ఉద్దేశంతో ప్రభుత్వం పాదాచారులు సురక్షితంగా నడిచి వెళ్లడానికి ఏర్పాటుచేసిన నడకదారు లు ఫుట్పాత్ ) లను ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తున్న వారి నీ గురువారం రాత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రామకృష్ణ హెచ్చరించారు, నగరంలో జిల్లా కోర్టు ఎదురుగా రోడ్డుపై ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు, రోడ్డుపైన వెళ్లే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు, వాహన దారులకు ట్రాఫిక్ సమస్యలు కలిగిస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,

## పొలతల లో సామూహిక వరలక్ష్మీ వ్రతం

### పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని పొలతల క్షేత్రంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్రతంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణ నాయక్ దంపతులు, మరియు టిడిపి నాయకులు సిరిగిరెడ్డి రాజారెడ్డి దంపతులు సతీసమేతంగా పాల్గొనటం విశేషం. అనంతరం దేవస్థానం తరపున ఉచిత తీర్థ ప్రసాద ములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు..

# వరదాయై"సురేశ్వరి"నమోస్తుతే

### వెల్లాలలో సామూహిక వరలక్ష్మి వ్రతం - పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు

రాజుపాళెం,మేజర్‌న్యూస్: : శ్రావణమాసం లో విశిష్టమైన వరలక్ష్మి వ్రతాన్ని పుణ్యక్షేత్రమైన వెల్లాలలో శుక్రవారంమహిళలచేసామూహిక వ్రతాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు ప్రతి ఏటా లాగే శ్రీ సంజీవరాయ స్వామి కళ్యాణ మండపంలో ఉచిత సామూహికవ్రతాన్ని దేవస్థానం ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు కళ్యాణ మండపంలో ని ప్రత్యేక వేదికపై వరలక్ష్మి అమ్మవారి ప్రతిమను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు ఇక్కడికి తరలివచ్చిన మహిళలచే సామూహిక వ్రతాన్ని ఆచరింపజేశారు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు ఈ సామూహిక వ్రతంలో పాల్గొని వరలక్ష్మి దేవి కి ఘనంగా పూజలు నిర్వహించారు శ్రావణమాసం ప్రాముఖ్యత వరలక్ష్మి వ్రతం ఆచరించడం వల్ల కలిగే ధన లాభాలను అర్చకులువివరించారు ముత్తయిదువు మహిళలుఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల కలిగే విశేషా ఫలితాలను తెలిపారు సర్వమంగళ సంప్రాప్తి సకలబిష్టాలు కోసం నిత్యం సుమంగళిగా వర్ధిల్లాలని వరలక్ష్మి దేవిని ప్రసన్నం చేసుకోవాలన్నారు వ్రతం అనంతరం దేవస్థానం తరపున ఈపూజ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పసుపుకుంకుమ, జాకెట్టు, గాజులు, పండ్లు అమ్మవారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన



కార్యక్రమం నిర్వహించారుఈ వరలక్ష్మి పూజ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి దంపతులు ఆలయ ఈవో కె.వి. రమణ మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి దంపతులు ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### టీడీపీ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** నేతన్నల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని టీడీపీ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం అన్నారు.శుక్రవారం ఆయన చేనేతలతో కలిసి రామనపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ గురువారం జరిగిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చేనేతల కోసం ప్రకటించినటువంటి నేతన్న భరోసా 25 వేల రూపాయలు సంక్షేమ పథకంతో చేనేతలకు ఊరట ఇస్తుందని తెలియ జేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వం చేనేత రంగాన్ని భూస్థాపితం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునర్జీవం పోసి చేనేత మగ్గానికి 200 యూనిట్లు, మరమగ్గానికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించిన టువంటి ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం హ్యాండ్లూమ్ వస్త్రాల పై జిఎస్టి రాష్ట్ర ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవడం నేతన్నకు శుభసూచి కమన్నారు .ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు బడిగింజల మురళి, వెంకటేశు,మాధవ, వెంకటరమణ తదిత రులు పాల్గొన్నారు.

## చింతకుంట హెల్త్ వెల్నేస్ సెంటర్ 80.77% నాణ్యత సాధించింది

### - డాక్టర్ షేక్ రోషిణి, సిహెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి కి అభినందనలు



డాక్టర్ షేక్ రోషిణి సిహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి

**దువ్వూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చింతకుంట హాస్పిటల్ ను జులై 12వ తేదీన ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి టీం జరిపిన జాతీయ నాణ్యతహామీ ప్రమాణాలు (ఎన్ క్యూ ఏ ఎస్ ) క్రింద ప్రజారోగ్య సౌకర్యాలు అందించడంలో వైయస్సార్ జిల్లాలోని దువ్వూరు మండల పరిధిలోని చింతకుంట టీం సిహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి, ఏఎన్ఎమ్ ప్యారి, సుజాత, అరుణ, జ్యోతి, మరియు ఆశా కార్యకర్తలు అందరికీ వెన్నంటి ఉండి సహకరించిన సిహెచ్ఓ సౌభాగ్య ను ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ షేక్ రోషిణి ని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్ లు, హాస్పిటల్స్ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి టీం నుంచి చింతకుంట హాస్పిటల్ కు 80 శాతం నాణ్యత సాధించినట్లు సర్టిఫికెట్ అందజేశారు.

## రహదారి భద్రత.. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : జీవితం విలువైనదని ఒక్క క్షణపు నిర్లక్ష్యం, జీవితాంతం బాధను మిగల్చవచ్చు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగస్వాము లవ్వాలని ట్రాఫిక్ సి.ఐ జావీద్ కోరారు. శుక్రవారం మహిళ డిగ్రీ కళాశాలలో రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, రాంగ్ రూట్లో ప్రయాణం చేసి ఇబ్బందులకు గురికా వద్దన్నారు, మహిళలు ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో చున్ని చీర కొంగు లాంటివి వీలుకు చుట్టుకోకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు, కుటుంబంలోని ప్రతి ఒక్కరు రహదారి భద్రత నిబంధనలు పాటించేలా అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు, వేగం కన్నా




ప్రాణం మిన్న అన్న సూత్రాన్ని ఎప్పుడు గుర్తుంచుకోవాలన్నారు,, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# నాలుకలపై నాట్యమాడిన పాండవోద్యోగ పద్యాలు

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** తిరుపతి వెంకట కవులుగా ప్రసిద్ధులైన దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్ళపిళ్ల వెంకట శాస్త్రి లు రాసిన 'పాండవోద్యోగం 'నాటకంలో పద్యాలు ఆంధ్రదేశమంతా ఊరూరా మారు మ్రోగాయని, ప్రజల నాలుకలపై నాట్యమాడయని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు తిరుపతి వెంకట కవుల్లో ఒకరైన చెళ్ళపిళ్ల వెంకట శాస్త్రి 156 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.మొదట శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాయబార పద్యాలు జనప్రియమైనవని, అవి ప్రజల హృదయాల్లో నాటుకు పోయాయని అదిగో ద్వారక..'బావ ఎప్పుడు వచ్చితీవు'..'చెల్లియో చెల్లకొ'.. ' 'జెండాపై కపిరాజు'..తదితర పద్యాలు పల్లెల్లో పశువుల కాపరులు సైతం ఆలపిస్తుంటారని అన్నారు. 1949లో అప్పటి మద్రాస్ ప్రభుత్వం చెళ్ళ పిళ్ల వారిని తొలి ఆస్థాన కవిగా నియమించిందని, విశ్వనాథ సత్యనారాయణ, వేటూరి ప్రభాకర శాస్త్రి, పింగళి, కాటూరి మొదలైన ఆయన శిష్యులు ఎన్నో కావ్యాలు రాసి ఆయనకు అంకితమిచ్చారని చెప్పారు.ఆ కాలం లో తిరుపతి వెంకట కవులు అనుభవించిన వైభవం అంతకు ముందు కాలంలో కానీ,తర్వాత కాలంలో కానీ మరెవరు అనుభవించలేదన్నారు. 'మధురకవి' విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ పద్యాన్ని పామరుడు దగ్గరకు తీసుకెళ్లిన అవధాన బ్రహ్మలు తిరుపతి వెంకట కవులని, వాళ్లిద్దరూ కలసి వందలాది అవధానాలు నిర్వహించి తమకు సాటి లేరెవరు అనిపించుకున్నారన్నారు. కవులకు మీసాలు ఎందుకని ఎవరో అదిక్షేపిస్తే మమ్మల్ని మించిన కవులు లేరని సవాలు చేస్తూ ఎవరైనా కవిత్వంలో మమ్మల్ని ఓడిస్తే మీసాలు తీసి మొక్కుతామన్నారని,అదే వాళ్ళ కవిత్వ గొప్పతనమని అన్నారు. ఈ సందర్భంగా రచయితల సంఘం వారు 'పాండవోద్యోగం ' నాటకంలో పాత్రలు పోషించి గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న చాకల సుబ్బరాయుడు, అక్కల చంద్ర ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రసిద్ధ రంగస్థల కళాకారులు హార్మోనిస్టు యడవల్లి రామలింగయ్య, దేవరశెట్టి గంగయ్య, ప్రకాశం, మురళి,బాల ఓబయ్య, శ్రీనివాసరాజు, వెంకటసుబ్బయ్య, రాజారావు, నరసింహారెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

# సమాజానికి నాగరికత నేర్పింది నేతన్నలే

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** ఈ వేళ రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎంతోకొంత ఆర్థికంగా బాగున్నారంటే అది ఆ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే చలువే అని పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా పేర్కొన్నారు.. చేనేతపై జీఎస్టీ ఎత్తివేస్తామని నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్రలో పదే పదే చెప్పారని కుదరకపోతే రీయింబర్స్ చేస్తామని చెప్పారని ఈ కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్న ఆ మాటపై ఒక్కసారి అయినా మాట్లాడలేదని, అలాగే 15వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చేనేత పై జిఎస్టి కి అనుకూలం అని చెప్పారని, అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత పై ఉన్న ఐదు శాతం జీఎస్టీ ని 12 శాతం పెంచకుండా అడ్డుకున్నారని చెప్పారు.. కనీసం కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా చేనేత లను ఆదుకోవాలని కోరారు... చేనేతలు స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్రను పోషించారని, సమాజానికి నాగరికత నేర్పిన చేనేతలు అన్న విషయం మరచి పోకూడదని పేర్కొన్నారు.

# పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి తరపున జోరుగా ఎన్నికల ప్రచారం

## ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే రాజు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా కూటమి తరపున పోటీ చేస్తున్న మారెడ్డి లతారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని పులివెందుల ఓటర్లను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పులివెందుల మండలంలోని ఆర్.తుంపలపల్లి ఎస్సీ కాలనీలో పార్టీ నేతలతో కలిసి ఎం.ఎస్.రాజు లతారెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆర్.తుంపలపల్లి ఎస్సీ కాలనీలోని ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అక్కడి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డిని గెలిపిస్తే, తమ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.రాజుతో పాటు ఉమ్మడి అనంతపురంజిల్లా ఏడీసీసీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి శివకళ్యాణ్ గెలిపించండి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం జెడ్పిటిసి ఉప ఎన్నికలలో బాగంగా కాంగ్రెస్ అబ్యర్తి శివకళ్యాణ్ రెడ్డి హస్తం గుర్తు బ్యాలెట్ నంబర్ 3 మీద ఓట్లు వేయాలంటూ తుమ్మలపల్లి గ్రామ పంచాయతీ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి ,జమ్మలమడుగు ఇంచార్జి శివమోహన్ రెడ్డి,కడప జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల అద్యక్షులు రామకృష్ణ, వేముల మండలాద్యక్షులు వెంకటేష్, లింగాల మండలాధ్యక్షులు శివశంకర్ రెడ్డి,ముద్దనూరు మండలాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి కడప జిల్లా నాయకులు శాంత, యామయ్య, షామీర్ హుస్సేన్, సిద్ధిక్, ముభారక్, చాన్,రెడ్డి,సుభాన్,సాయి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కదిరివారిపల్లెలో ఘనంగా ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని కదిరివారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి, గణపతి సుబ్రహ్మణ్యస్వామి ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతకన్నా ముందు ధ్వజ శిఖర ప్రతిష్ట పురస్కరించుకొని వేద పండితులు వివిధ రకాల పూజలు అభిషేకాలు నిర్వహించారు. మేళ తాళాల మధ్య కల్యాణోత్సవం భజనలు ఊరేగింపులు ఉత్సవాలతో గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా జరిగింది. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మానవీయ విలువలకు ప్రతీక రక్షాబంధన్



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కులమతాలకు అతీతంగాసనాతన సాంప్రదాయాన్ని గుర్తు చేస్తూ సోదర, సౌభ్రాతృత్వానికి, విలు వలకు ప్రతీకగా ఆత్మరక్షణకు, విజయానికి, గుర్తుగా శ్రావణ మాసంలో పౌర్ణమి నాడు రాఖీ పండుగ జరుపుకుంటారని, ఆర్టీపీపీ ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బీకే సౌజన్య తెలిపారు. రక్షా బంధన్ పురస్కరించుకొని శుక్రవారం ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావుతో పాటు ఇత అధికారులకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మాన్ని రక్షిస్తూ విలువలను పెంపొందించుకునేందుకు గుర్తుగా జరుపుకునే దీన్ని ధర్మం యొక్క బంధనగా, విశ్వ మానవ కళ్యాణం కోసం, స్త్రీ పురుషులందరికీ భగవంతుడి రక్షణ అవసరమని చెప్పే, ఈ రక్షా బంధన్ యజ్ఞోపవీతం కావటం వల్ల, దీన్ని జంధ్యాల పౌర్ణమి గా కూడా జరుపు కుంటారని అన్నారు. ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావు , ఎస్ఈ కృష్ణ మోహన్, కలమల్ల ఎస్ఐ సునీల్ కుమార్ , ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాసులు , సిబ్బందికి రాఖీ కట్టారు.

# రేపు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 10వ తేదీ ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. శుక్రవారం ఆయన ఈ విషయమై పలువురిని కలిసి శిబిరానికి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక శ్రీరాములపేటలోని కాన్పులాసుపత్రి వద్ద ఉన్న శంకర్రావు వీధి మున్సిపల్ స్కూల్ నందు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులకు, చిన్న పిల్లల వ్యాధులకు, నరాల సంబంధిత వ్యాధులకు, ఎముకల సంబంధిత వ్యాధులకు, బీపీ, షుగర్, థైరాయిడ్, విష జ్వరాలు సంబంధిత వ్యాధులకు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు, మెదడు వెన్నుముక నరముల వ్యాధులకు ఉచితంగా చూడబడునని వివరించారు. కావున నియోజకవర్గ ప్రజలు ఈ క్యాంపుకు విచ్చేసి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైనచో ఉచిత మందులు కూడా ఉచితంగా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ ఎల్లయ్య, అబ్బాస్ మరియు ఇతర నాయకులు



కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రికి నివాళులు అర్పించిన కుమార్తె వైయస్ సునీత రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైయస్ వివేకానంద రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయన కుమార్తె సునీత పులివెందులలోని సమాధుల తోటలో తండ్రికి కన్నీటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తన తండ్రి సమాధి వద్ద కూర్చుంటే ఆయన జ్ఞాపకాలు పదే పదే గుర్తుకొస్తున్నాయని, తండ్రి హత్య జరిగి సంవత్సరాలు అయిపోయినా ఇంకా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు.సునీత న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు. సాక్షుల మరణాలపై కూడా తమకు అనుమానం ఉందన్నారు. సీబీఐ విచారణ జరుగుతున్నప్పటికీ సాక్షులపై ఒత్తిళ్లు, బెదిరింపులు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఏది ఏమైనాప్పటికీ న్యాయం కోసం పోరాడుతానని తెలిపారు.

## అనుబంధానికి ఆత్మరక్షణకు ప్రతీక రక్షాబంధన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** అనుబంధానికి, ఆత్మరక్షణకు, విలువలకు, ప్రతీక రక్షాబంధనం అని బికే శాంత మరియు సౌజన్య పేర్కొన్నారు. శుక్రవారం వారు ఈ సందర్భంగా రాధానగర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో గౌరవ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి దంపతులకు, కౌన్సి లర్ పిట్ట బాలాజీకి, గురువిరెడ్డి దంపతులకు, మున్సిపల్ కమిషనర్ సి. రవిచంద్ర రెడ్డికి, డీఎస్పీ పూతి భావనకి, వన్ టౌన్ ఎస్ఐకి మరియు లైఫ్ హాస్పిటల్ వైద్యులు చెన్నకేశవరెడ్డి దంపతులకు రాఖీలను ధరింప చేసినారు. అనంతరం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారతీయ సనాతన ఆచా రాల్లో జరుపుకునే పండుగల్లో విశేషమైనది రక్షాబంధనం అని, విశ్వ మానవ కళ్యాణం కోసం, స్త్రీ, పురుష, చిన్న, పెద్ద అందరికీ భగవంతుని రక్షణ అవ సరమని చెప్పేదే రక్షాబంధనం అని వివరించారు. సంస్కృతి సాం ప్రదా యాలతో మిళితమైన రాఖీ పండగ మానవ సంబంధాలను పటిష్టం చేస్తూ, దూరంగా ఉన్న వారిని దగ్గరగా, దగ్గరగా ఉన్న వారిని మరింత దగ్గరికి చేస్తూ,కుటుంబ బంధాలను బాంధవ్యాలుగా బలపరుస్తుంది అని తెలియజేశారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ ఆకస్మిక తనిఖీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత శుక్రవారం పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వున్నాయా లేదా అని పరిశీలించి, ఫైర్, బయో మెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ లకు కాల పరిమితి, హాస్పిటల్ కు వచ్చిన రోగులకు సరైన వసతులు ,హాస్పిటల్లో వార్డ్, వాష్ రూమ్స్, మంచి నీరు, తగినంత సిబ్బంది వున్నారా లేదా అని, రికార్డ్ లను చూసి పరిసరాలను శుభ్రంగా వుంచాలని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు అసౌకర్యం కలగకుండా చేయాలని, ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేనిచో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొంటామని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆసుపత్రి నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భక్తితో పూజిస్తే వరాలందించే తల్లి వరలక్ష్మి దేవి

### -దువ్వూరు, గుడిపాడు గ్రామంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు, దువ్వూరు గ్రామంలో కొత్త రామాలయం నందు, కోదండరామస్వామి ఆలయం నందు వరలక్ష్మి వ్రతం వేదమంత్రాలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గుడిపాడు గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఆధ్యాత్మికత, సాంప్రదాయాలు, భక్తిశ్రద్ధల కలయికతో సాక్షాత్కార వేదికగా మారింది. శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా మహిళలు తల్లి వరలక్ష్మి దేవి వ్రతాన్ని ఘనంగా, వైభవంగా నిర్వహించారు ఉదయం తొందరగా లేచి స్నానమాచరణలు ముగించుకున్న మహిళలు, నూతన వస్త్రాలు ధరించి, పసుపు చల్లిన కలశం, వడమాలలు. కపిలకలువలు, కొబ్బరికాయలతో అమ్మవారిని అలంకరించారు. గృహాలలోనూ, దేవాలయాలలోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఆచరించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం, ఆరోగ్యం, సంతానం వంటి ఎనిమిది వరాలు ప్రసాదిస్తుందని పురాణాలలో ప్రస్తావన ఉంది. ఈ విశ్వాసంతో మహిళలు వ్రతాన్ని అత్యంత భక్తిపరంగా నిర్వర్తించారు. వరలక్ష్మీ దేవిని పుష్పాలతో అలంకరించిన అమ్మవారి విగ్రహాలు దర్శనార్థం భక్తులతో కిటకిటలాడాయి. పూజారులు వ్రత విధానం, కథ, మంత్రోచ్చారణలు చేస్తూ మహిళలకు పూజలు జరిపారు. నామస్మరణ, మంగళహారతులతో వాతావరణం భక్తిమయంగా మారింది. ప్రత్యేకంగా మహిళలు ఇంటింటా సతీమణులుగా, తల్లులుగా,




గృహలక్ష్ములుగా తమ కుటుంబానికి శ్రేయస్సు, శాంతి, అభివృద్ధి కోసం ఈ వ్రతాన్ని సమర్పించారు. తామరపూలతో, పసుపుతో, వెన్నెల వంటి వస్త్రాలతో అలంకరించిన వరలక్ష్మి దేవి ప్రతిమలు అందరినీ ఆకట్టుకున్నాయి. పూజ అనంతరం కథా శ్రవణం, వ్రతదీక్షల ముగింపు, ప్రసాదాల పంపిణీ జరిగాయి.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం ఈ వ్రతం వల్ల మనసుకు నెమ్మది, ఇంటికి ఆనందం వస్తుంది. వరలక్ష్మి తల్లి ఆశీస్సులతో కుటుంబం ఐశ్వర్యసంపదలతో నిండిపోతుంది" అని అభిప్రాయపడ్డారు.. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. ఆలయ పూజలు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో వున్న శ్రీ అవధూత దత్త పీఠం వారి సత్య నారాయణ స్వామి వారిదేవ స్థాన సముదాయంలోని ఉపాలయంలో వున్న చాముం డేశ్వరి అమ్మవారికి శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్టుకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, ప్రత్యేక పూజ లు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్య క్రమాలు వైభవో పేతంగా నిర్వహించారు. సాయంత్రం మహిళలు సామూహిక పూజలు నిర్వ హించారు. పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అంద జేశారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### గంగాయపల్లికి చెందిన వ్యక్తి సీనియర్ న్యాయవాది మృతి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** కడప–తాడిపత్రి జాతీయ రహదారిపై గోటూరు పొలాల సమీపంలో తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, కడప వైపు వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో అదే రూటులో వెనక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం బస్సును ఢీకొట్టింది, ఈ ఘటనలో ద్విచక్ర వాహన దారుడికి తలకు తీవ్ర గాయాల య్యాయి, స్థానికులు సమాచారం ఇచ్చిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడిని 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యులు మెరుగైన చికిత్స కోసం తిరుపతి తరలిం చాలని సూచించగా, తిరుపతిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు, మృతుడు వల్లూరు మండలం గంగాయపల్లికి చెందిన వ్యక్తి కడప కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పోలీసులు గుర్తించారు, మృతుడికి భార్య ఒక పాప ఉన్నట్లు సమాచారం, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

# ఎన్నికలపై సమీక్ష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బి.టెక్ రవి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి తో పులివెందుల పట్టణంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి చర్చించారు. ఈ ఎన్నికలలో గెలుపు కోసం పాటించాల్సిన విధి విధానాలపై చర్యలు నిర్వహించారు.

## కలసపాడులో శిధిలావస్థకు చేరిన ఆరోగ్య ఉప కేంద్రం పట్టించుకు నేనాధుడే లేరా




**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడు నందు పూర్వం నుండి ఎంతో వ్యయ ప్రయాసలతో లక్షలాది రూపాయలు డబ్బులు ఖర్చు చేసి ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు ప్రతి నిత్యం వైద్య సేవలు అందించేందుకు ఉప వైద్య కేంద్రం నందు వైద్య సేవలు అందించే వారు.గత కొంత కాలంగా గ్రామీణ ప్రాంతాల పేదలు,ప్రజలు రోగులు ప్రతి నిత్యం వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఉంటుందని వైద్య ఉపకేంద్రం ఏర్పాటు చేశారు.ప్రభుత్వ అధికారులు మండల ఉప వైద్యశాలలో పెరుగుతున్న జనసంఖ్య వల్ల ప్రభుత్వ వైద్య సేవలు పొందేందు కోసం ఎదురు చూస్తూ ఉన్న పేద మధ్య తరగతి ప్రజలు వైద్యం అందక, అల్లాడుతుంటే ప్రభుత్వ అధికారులు పట్టించు కోవడం లేదని సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్, మాజీ సీనియర్ జర్నలిస్ట్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలలో వైద్య సేవలు పొందటానికి తగిన స్తోమత లేనందు వలన ప్రభుత్వ వైద్య శాలలు అందుబాటులో లేనందున కలసపాడు ఉప వైద్య కేంద్రము పరిదిలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మండల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు సబ్ కేంద్రం ను వెంటనే చర్యలు తీసుకొని ఉప వైద్య కేంద్రము నుండి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్న తాధికారులు వెంటనే కలసపాడు మండల ఉప కేంద్రం ద్వారా వైద్య సేవలు అందిం చేందుకు వీలుగా కృషి చేయాలని మండల ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.వీలైనంత త్వరగా ప్రజలకు సక్రమంగా సేవలు అందించేందుకు జిల్లా ఉన్నత ఆధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# వైసీపీ గెలుస్తుందన్న భయంతో టీడీపీ కుటిల యత్నం

**అడ్డగోలు గా పోలింగ్ బూత్ ల మార్పు - ఏ ఊర్లో వాటిని అదే ఊర్లో ఓటేసి అవకాశం కల్పించాలి - జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైసీపీ గెలుస్తుందన్న భయం తో టీడీపీ కుటిల యత్నం చేస్తోందని,అడ్డగోలు గా పోలింగ్ బూత్ ల మార్పు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం మరొక భారీ కుట్రకు తెరతీసిందని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక గ్రామం లో ఉన్న ఓటర్లు మరో గ్రామం లో ఉన్న పోలింగ్ స్టేషన్ కు మార్పు చేశారని,ఈ ప్రభుత్వం మరొక భారీ కుట్రకు తెరతీసిందని,ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పోలింగ్ బూత్ లిస్ట్ దారుణంగా ఉంది,నల్లపు రెడ్డిపల్లె వారు ఎర్రబెల్లి వెళ్ళి ఓటేయాలి అంటున్నారు.గతంలో ఏ గ్రామంలో ఉండే బూత్ లో వాళ్ళు ఓటేసుకున్నారు.ఇప్పుడు మార్చిన తీరు ప్రకారం 4 కిలో మీటర్ల దూరం వెళ్ళి ఓటు వేయాల్సి వస్తోంది,దీనివల్ల పోలింగ్ శాతం భారీగా తగ్గే అవకాశం ఉంది,మొన్న నల్లగొండపల్లిలో ఎంత దాడికి దిగారో మీకు తెలుసు,మరి ఈ ఓటర్లు వేరే ఊరికి వెళ్లి ధైర్యంగా ఎలా ఓట్లు వేయగలరు. ఇది అర్ధరహితం అని,కేవలం పోలింగ్ శాతం తగ్గించాలి అనే టీడీపీ ఈ ప్రయత్నం చేస్తోందా..?ఎన్నికల కమిషన్ అందరూ ఓటేసేలా చూడాల్సిన బాధ్యత ఉంది,6 పోలింగ్ బూత్ లపై ఈ ప్రభావం ఉంది,3,900 ఓట్లు 36 శాతం మందికి ఈ సమస్య తలెత్తింది, ఎప్పుడైతే బూత్ ల లిస్టు విడుదలైందో అప్పుడు టీడీపీ కుట్ర బయటపడు తుంది,ఇప్పటికే దాడులు, బైండోవర్లు చేస్తూ ఉన్నారు,ఈ రోజు మరో ఘనకార్యం చేసారు..బూత్ లు షిఫ్ట్ కాకుండా ఓటర్లనే వేరే ఊరికి షిఫ్ట్ చేసారు,ఎట్టిపరిస్థితుల్లో ఏ ఊర్లో వాటిని అదే ఊర్లో ఓటేసి అవకాశం కల్పించాలని,ఎన్నికల కమిషన్ టీడీపీ ప్రభావం నుంచి బయటకు రావాలి,తప్పనిసరిగా పోలింగ్ బూత్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి,2021లో ఏవిధంగా అయితే బూత్ లు ఉన్నాయో అలానే ఉంచాలని ఎంపీ అవినాష్ రెడ్డి విజ్ఞప్తించారు.



## ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

**ఎన్నికల ప్రచారానికి వాహనాలకు అనుమతి తప్పనిసరి**

**డి.ఎస్.పి మురళి నాయక్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తారీకు జరగబోవు జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచార వాహనాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకో వాలని ఎన్నికల నియమావళి తప్పని సరిగా పాటించాలని డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా తెలియజేస్తూ పులివెందుల మండల ఉప ఎన్నికలు జడ్పిటిసి 2025 సందర్భంగా, ఈ ఎన్ని కలలో పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించే సమయంలో తాము ఎన్నికల ప్రచారానికై ముం దుగా అనుమతి తీసుకున్న వాహనాలను మాత్రమే ఉపయోగిం చవలసి ఉంటుంది. ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే ప్రతి వాహనానికి సంబంధిత అనుమతులు వెహికల్ పర్మిషన్ తీసుకోవడం తప్పనిసరి. అనుమతి పొందని వాహనాలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించిన పక్షంలో, ఆ వాహనాలను వెంటనే సీజ్ చేసి, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయ బడతాయి. ఈ విషయమై పులివెందుల పోలీసులు అభ్యర్థులు, కార్యకర్తలు మరియు ప్రజలకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేస్తున్నారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించి, చట్టాన్ని ఉల్లంఘించకుండా సహకరించగలరని పులివెందుల పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రిమ్స్ సెక్యూరిటీ కి 18600/ ఇవ్వాల్సి ఉండగా, కేవలం 11695/ ఇవ్వడం సరైనది కాదు

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్**



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పరిధిలోను, నగరంలోని జిజిహెచ్, నందు రిమ్స్ సెక్యూరిటీ కార్మికులకు 18600 /ఇవ్వాల్సి ఉండగా కేవలం జూన్ నెల దాదాపు 11695/ ఇవ్వడం సరైనది కాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న సెక్యూరిటీ వారికి 18600/ ఇవ్వాల్సిన అవసరం ఉంద న్నారు. కానీ జూన్ నెలలో కేవలం 11695/ ఇవ్వడం అంతర్యమేమిటి అని తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ అప్డేట్ లేకపోవడం, కార్మికుల వేతనాల్లో కోత కోయడం సరైనది కాదన్నారు .కనుక ఇప్పటికైనా రిమ్స్ అధికారులు, లేబర్ అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే వెనక్కు ఇప్పించాలన్నారు. తక్కువ వేతనం ఇస్తున్న ఈగల్ హంటర్ సొల్యూ షన్ లిమిటెడ్ పై విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రిమ్స్ అధికారులను కోరారు. ఇదేవిధంగా కొనసాగిస్తే ఆందోళన చేస్తామన్నారు.

## వరలక్ష్మీమాతకు మహిళలు ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాలు కురిపించు వరలక్ష్మీమాత అంటూ ఆలయా లలో, తమ ఇళ్లలో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి కలశాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి ప్రతిమను ఉంచి వాయినాలను సమర్పించి ముత్తె దవులకు పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్, పూలు అందజేశారు. ముద్దనూరు రోడ్డు సమీపంలోని స్థానిక శ్రీచక్రసహిత మహా లక్ష్మి ఆలయంలో ఆలయ వార్షికోత్సవాన్ని పురష్క రించుకుని అమ్మవారికి ఆలయ అర్చ కులు హనుమంతుశర్మ ఉదయం అమ్మ వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలం కారాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఆలయ అర్చకులు వరలక్ష్మి వ్రతము చేయడం వల్ల కలిగే ఫలితాన్ని వివరిస్తూ కథను చదివి వినిపించారు. అనంతరం భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. సాయంత్రం మహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. విజయవాడకు చెందిన గురు కృష్ణ ఆధ్వర్యంలో కళాకారుల బృందం కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అలాగే స్థానిక మిట్ట మల్లేశ్వరస్వామి, అంకాలమ్మ, వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి, చౌడేశ్వరిదేవి ఆలయాల్లో వరలక్ష్మి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా

**జెడ్పిటిసి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రానున్న జడ్పిటిసి ఎన్నికలలో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి గ్రామాల అభివృద్ధికి తోడ్పడతానని, ఎన్నికల ప్రచారంలో మా రెడ్డి లత రెడ్డి గ్రామ ప్రజలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆమె గ్రామ ప్రజల ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రం పట్టణాలు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్య మవుతుందని, రానున్న జెడ్పిటిసి ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో మీ విలువైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారంపులివెందుల మండలంలోని యర్రబల్లె, మల్లికార్జునపురం,గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ,వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ ముని రెడ్డి , ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య రాజకీయాలు పులివెందులలో ఉండకూడదు

**పోలీసులకు స్వేచ్ఛనిస్తే వారి విధులు వారు నిర్వహిస్తారు**

**వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైయస్ సునీత పులివెందులలో హాట్ కామెంట్స్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో హత్య రాజకీయాలు ఉండకూడదు కొత్త పులివెందుల గా కావాలని, పోలీసులకు స్వేచ్ఛనిస్తే వారి విధులు వారు నిర్వహిస్తారని వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైయస్ సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోజు మా తండ్రి వివేకానంద రెడ్డి ని హత్య చేస్తే అవినాష్ రెడ్డి దగ్గర ఉండి రక్తం శుభ్రం చేయిం చాడు, మరి ఆరోజు పోలీసులను బెదిరిం చారా లేక తొత్తులుగా వాడుకున్నారా,నిన్న జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా అవినాష్ రెడ్డి డిఎస్పీని మీరు టిడిపికి తొత్తులని మాట్లాడారు,మరి ఆరోజు పోలీసులు మీకు తొత్తులా , బెదిరించారా,– మా తండ్రి వివేకానంద రెడ్డి మృతదేహాన్ని ఊరిలో ఊరేగింపుగా తీసుకెళ్తామంటే మా అన్న ప్రజలు ఎవరు ఉండరు షార్ట్కట్లో ఖననం చేసే ప్రాంతానికి తీసుకెళ్తామన్నారు, మరి రెండు రోజుల క్రితం వైఎస్ఆర్సిపి వారిపై దాడి జరిగిందని, పులివెందులలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. అవినాష్ రెడ్డి మా వీధిలో చిన్నపిల్లాడుల తిరిగేవాడు. అలాంటి అవినాష్ రెడ్డి మా తండ్రిని ఇలా చేశారంటే ఎంతటి దారుణమైన పరిస్థితి,–వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చాక అనుమానితులను రిలీజ్ చేశారు,మా తండ్రి వివేకానంద రెడ్డి ని హత్య చేశాక అవినాష్ ఒక లేఖ తీసుకొచ్చి ఆది నారాయణ రెడ్డి , బీటెక్ రవి , సతీష్ రెడ్డిలు హత్య చేశారని సంతకం పెట్టమన్నారని అవినాష్ అలా వ్యవహరిస్తాడని తాను కలలో కూడా అనుకోలేదు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మా తండ్రి చేసిన సేవలు గురించి ఒక్కరైనా మాట్లాడుతున్నారా,ఇంకా విచారణ పూర్తి కాలేదని తాను కోర్టులో పిటిషన్ వేశ, హత్య చేసిన నిందితులు జైలుకు వెళితేనే న్యాయం , ధర్మం అనేది నిలుస్తుంది వారు మనకు ఎంత దగ్గర వారైనా సరే,న్యాయం జరుగు తుందన్న నమ్మకం ఉంది. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందని తెలిపారు.

## జోరు పెంచిన వైకాపా జడ్పిటిసి ఎన్నికల ప్రచారం

**జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి**




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలో ఈనెల 12వ తారీకు నిర్వహించబోవు జడ్పిటిసి ఎన్నికల ప్రచారాన్ని వైసిపి శ్రేణులు జోరుగా ఉత్సాహంగా ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మా జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించి మీ అమూల్యమైన ఓటు వేసి ఆదరించాలని ఆయా గ్రామ ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల మండల పరిధిలోని చంద్రగిరి, కొత్తపల్లి గ్రామాలలో జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, అధికార ప్రతినిధి సతీష్ కుమార్ రెడ్డి , మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ , మాజీ ఏమ్మెల్యే పెద్దా రెడ్డి ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం కొనసాగించారు . ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల కిందట టిడిపి నాయకులు చేస్తున్న అరాచకాలు అక్రమ కేసులు దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని, చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని,నాటిడిపి నాయకులు చెప్పే మాయ మాటలను ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, రానున్నది జగనన్న రాజ్యమేనని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని, ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత ఏర్పడుతుందన్నారు. పులివెందులలో నిర్వహించబోవు జడ్పిటిసి ఎన్నికలలో హేమంత్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు కార్యకర్తలు ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.